క్లుప్తంగా

లోఓల్టేజీ సమస్యలు పరిష్కరించాలి

పెనుగొండ: ఆచంట వేమవరం శివారు పడమటపాలెం దళిత కాలనీలలో చాలా కాలంగా లోఓల్టేజ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు సమస్యను పరిష్కరించాలని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆచంట ఎలక్ట్రికల్ ఆఫీస్ నందు ఏడీ నాగేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. పుష్పరాజ్ మాట్లాడుతూ చాలా కాలంగా లోఓల్టేజ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సత్వరం సమస్య పరిష్కరించకపోతే మాల మహానాడు ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పిల్లి రాంప్రసాద్, చిలక పాటి బెంజిమెన్, తరపట్ల శ్రీను, పాక సుగుణ రాజు, చిలకపాటి రాంబాబు పాల్గన్నారు.

ఇంటర్‌లో సూర్య విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న సూర్యా విద్యాసంస్థల కరస్పాండెంట్ బ్రహ్మాజీ

నరసాపురం: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని శ్రీసూర్యా కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో టౌన్ ఫస్ట్ సాధించినట్టు కళాశాల కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మాజీ చెప్పారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో రావి విజయలక్ష్మి 464, అడబాల రోషిణి 463, పి.మనసాతులసీ, పి.సాయిశ్రీ 461 మార్కులు సాధించారని, బైపీసీ విభాగంలో కొల్లాబత్తుల ఏమిమా 426, సీఈసీ విభాగంలో మలిఖిపురం సంజన 433 మార్కులు, పొదలాడ అనూష 419 మార్కులు సాధించినట్టు బ్రహ్మాజీ చెప్పారు. సీనియర్ ఇంటర్‌లో ఎంపీసీలో పి.విష్ణుమూర్తి 983, ఎ.భావన 979, బైపీసీలో పాలా లావణ్య 960, మద్దాల అమ్ములు 948 మార్కులు సాధించారని వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాలలో సత్కరించారు.

వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయం

పెనుగొండ: రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, డాక్టర్ చీకటిమిల్లి మంగరాజు అన్నారు. శనివారం మండలంలోని రామన్నపాలెంలో ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథ రాజును కలిసి సంఘీభావం తెలిపారు. అనంతరం చీకటిమిల్లి మంగరాజు విలేకరులతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు నూటికి నూరు శాతం పేదలకు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు ఎక్కువగా అందాయని అన్నారు. అందువల్ల రానున్న ఎన్నికల్లో ఆయా వర్గాలు సీఎం జగన్‌కు మద్దతు పలుకుతాయన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ పేరుతో చంద్రబాబు మంద కృష్ణ మాదిగ ద్వారా ఎస్సీల్లో చిచ్చుపెట్టారని మండిపడ్డారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు సుంకర సీతారామ్, పోతుమూడి రామచంద్రరావు, చిన్నం ఏడుకొండలు, పులిదిండి వెంకటేశ్వరరావు, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చొడదాసి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో శ్రీ గౌతమి విద్యార్థుల హవా

నరసాపురం: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని శ్రీ గౌతమి విద్యార్థులు ప్రతిభ చూపించినట్టు కళాశాల కరస్పాండెంట్ చినిమిల్లి దుర్గాప్రసాద్ చెప్పారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఏవీఎస్ రామసాయి 463, బైపీసీలో ఎండీ ఫారిహా 432, సీనియర్ ఇంటర్ ఎంపీసీలో కొల్లాటి విష్ణుకుమారి 981, మల్లెపూడి మాదురి 978, వేదాల సహస్ర 977, కటకంశెట్టి దివ్య 977, రేవు యమున 973, బైపీసీలో చలపాటి గీతా అమృత 977, నేల స్నేహిత 977 మార్కులు సాధినట్టు చెప్పారు. సీఈసీలో నక్కా దుర్గాభవానీ 939 మార్కులు సాధించినట్టు చెప్పారు.

పోలేరమ్మకు వెండి చీర కవచం సమర్పణ



జిన్నూరులో శ్రీపోలేరమ్మను దర్శించుకుంటున్న దాతలు

పోడూరు: జిన్నూరు గ్రామదేవత శ్రీ పోలేరమ్మవారికి గ్రామానికి చెందిన దివంగత మాజీ సర్పంచ్ కొప్పర్తి సూర్యనారాయణ మనువడు సూర్యనారాయణ, శ్రీదేవి దంపతులు రూ.5లక్షలు విలువైన 6 కేజీల వెండిచీర కవచాన్ని సమర్పించారు. గ్రామంలో అమ్మవారి జాతరసంబరం, అన్నసమారాధన శనివారం ఘనంగా నిర్వహించారు. జాతర సందర్భంగా దాత సూర్యనారాయణ, శ్రీదేవి దంపతులు, సోదరుడు కొప్పర్తి రాజేష్, లక్ష్మీ ప్రసన్న దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి వెండిచీర కవచాన్ని సమర్పించారు.

పాలకొల్లులో రహదారులకు మహర్దశ

రూ.30 కోట్లతో రోడ్ల అభివృద్ధి



గుమ్ములూరు నుంచి వద్దిపర్రు, భీమలాపురం వరకు వేసిన రోడ్డు



అయ్యప్పస్వామి ఆలయం నుంచి లారీ స్టాండ్ వరకు వేసిన రోడ్డు



పెంకుళ్లపాడు నుంచి సగంచెరువు వరకు వేసిన రోడ్డు



నూతనంగా నిర్మించిన సగంచెరువు వంతెన



కుమ్మరిపాలెం నుంచి భీమలాపురం వెళ్లే రోడ్డు

పాలకొల్లు సెంట్రల్: నియోజకవర్గంలో సంక్షేమంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. పాలకొల్లు నియోజకవర్గంలో ఆర్‌అండ్‌బీ నిధులు సుమారు రూ.30 కోట్లతో రోడ్లు నిర్మాణం చేశారు. దాదాపుగా 40 కి.మీ మేరకు రోడ్లు అభివృద్ధి చేశారు. పట్టణంలో నరసాపురం రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి ఆలయం నుంచి లారీస్టాండ్ వరకూ 2.5 కి.మీ కోటి రూపాయలు, భగ్గేశ్వరం నుంచి వేడంగి 9.3 కి.మీ రూ.4 కోట్లు, దగ్గులూరు నుంచి శివదేవుని చిక్కాల 4.8 కిలో మీటర్లు రూ. 3 కోట్లు, సగం చెరువు బ్రిడ్జి నూతన నిర్మాణం రూ.10 కోట్లు, పాలకొల్లు మైజర్‌గుంట నుంచి పెంకుళ్లపాడు రోడ్డు సగం చెరువు 3 కి.మీ రూ. 1.5 కోట్లు, లంకలకోడేరు నుంచి కొప్పర్రు 5.6 కి.మీ రూ. 3 కోట్లు, లంకలకోడేరు నుంచి కొమ్ముచిక్కాల కానూరు రోడ్డు 6.5 కి.మీ రూ. 2.50 కోట్లు, కుమ్మరిపాలెం నుంచి భీమలాపురం 3.5 కి.మి రూ. 1.40 కోట్లు, గుమ్ములూరు నుంచి వద్దిపర్రు 4.4 కి.మీ రూ. 2.50 కోట్లుతో రోడ్లు నిర్మాణం చేపట్టారు. పాలకొల్లు నుంచి నరసాపురం నుంచి పాలకొల్లు అలాగే ముఖ్యంగా చించినాడ బైపాస్ రోడ్డు నుంచి వచ్చే ప్రయాణికులు ఎవరైనా సగంచెరువు గ్రామం వెళ్లాలంటే పది కిలో మీటర్లు చుట్టు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. రూ. 10 కోట్లతో సగం చెరువు వద్ద వంతెన నిర్మాణం చేయడంతో పాటు మైజర్‌గుంట, పాలకొల్లు వరకూ రోడ్డు ఏర్పాటు చేయడంతో వాహనదారులకు ప్రయాణం సుఖవంతమైంది. అంతే కాకుండా సగంచెరువు నుంచి పాలకొల్లు మండలంలో ఉన్న అనేక గ్రామాలతో పాటు భీమవరం కూడా వెళ్లే సౌకర్యం ఉండడంతో వాహనదారులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

కుసుమె వెంకట్రావు కుటుంబానికి గోపి పరామర్శ



పెనుమదంలో కుసుమె వెంకట్రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గుడాల గోపి

పోడూరు: పెనుమదం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కుసుమె వెంకట్రావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు శనివారం వెంకట్రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ ఆవిర్భావం నుంచి వెంకట్రావు పార్టీకి అందించిన సేవలను గోపి కొనియాడారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేశారు. అలాగే గ్రామానికి చెందిన గుబ్బల నాగమురళి, దేవరపు సూర్యనారాయణలు కూడా ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబసభ్యులను గోపి పరామర్శించారు. ఆయన వెంట పితాని చిన్నా, గెద్దాడ ఏసు, బొడ్డు బాబి, అల్లు మురళి, గుబ్బల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చిన నేత జగన్

చీఫ్ విప్ ముదునూరి



పేరుపాలెం నార్త్‌లో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న ప్రసాదరాజు



వృద్ధుడిని ఆప్యాయంగా పలుకరిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు

మొగల్తూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారని నరసాపురం అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. ప్రజాశీర్వాద ఎన్నిలక ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని నార్త్ పంచాయతీలోని పలు ప్రాంతాల్లో ముదునూరి పర్యటించారు. అంగజాలపాలెం, కవురువారి పాలెం తదితర ప్రాంతాలలో ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా చేకూరిన లబ్ధిని వివరించి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయ్యాక కోట్లాది రూపాయలతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశామన్నారు. తీరప్రాంత గ్రామాలను కలుపుతూ రహదారులు నిర్మిస్తున్నామని, కొన్ని పూర్తి కాగా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. తీరప్రాంతంలోని బీచ్‌కు వెళ్లే రోడ్లను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మీ అమూల్యమైన ఓట్లను అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, మరో ఓటు పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, నాయకులు బర్రి జయరాజు, కర్రి ఏసుబాబు, అందే భుజంగరావు, అందే తాత, కపురు సాయి, కొల్లాబత్తుల రవికుమార్, కోడెల్లి వెంకట్రావు, ఆకన దొరబాబు, అయితం యుగంధర్, పోతుల రమేష్, తన్నీడి గిరి తదితరులు పాల్గొన్నారు.

దళితులు విద్యావంతులు కావాలి

పెనుగొండ: భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా దళితులంతా విద్యావంతులై ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ అన్నారు. శనివారం కొడమంచిలి తురకవాని మెరకలో జరిగిన మాల మహానాడు సమావేశంలో పాల్గొని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాల మహానాడు కొడమంచిలి గ్రామ అధ్యక్షుడిగా గోనపాటి చినబాబుని నియమించారు. కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు గుండె నగేష్ బాబు, ఆచంట నియోజకవర్గం కార్యదర్శి సరెళ్ల నాగరాజు, ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షులు వెలగపల్లి బేబీ సరోజినీ, బత్తు లభూపాతి కృష్ణ, బత్తుల రామకృష్ణ పాల్గొన్నారు.

వేకువ జామునే పింఛన్ జగన్‌తోనే సాధ్యం



రామన్నపాలెంలో ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



రామన్నపాలెంలో అభిమానిని పలుకరిస్తున్న శ్రీరంగనాథరాజు

పెనుగొండ: అవ్వాతాతలకు 1న వేకువ జామునే పింఛన్ అందించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం రామన్నపాలెంలో ఎన్నికల శంఖారావంలో భాగంగా ఇంటింటికీ పాదయాత్ర నిర్వహించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు పాలనలో పింఛన్ కోసం అవ్వాతాతలు పడిన అగచాట్లు వారు మరవలేదన్నారు. సీఎం జగన్ పాలన చేపట్టగానే సచివాలయ వ్యవస్థ, వలంటీరు వ్యవస్థ ప్రారంభించి ప్రతి నెలా 1న వేకువ జామునే పింఛన్ అందించి వారికి అండగా నిలిచారన్నారు. అటువంటి వలంటీరు వ్యవస్థపై ఫిర్యాదు చేసి అవ్వాతాతలకు చంద్రబాబు అన్యాయం చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని వర్గాలకు పారదర్శకంగా సంక్షేమాన్ని అందించిన సీఎం జగన్‌కు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పోడూరి గోవర్ధన, కర్రి గౌరీ సుభాషిణి, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, వైస్ ఎంపీపీ తోలేటి శ్రీను, సర్పంచ్ యర్రంశెట్టి బుజ్జి, వైస్ సర్పంచ్ పడాల ప్రేమ్ కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టరు గుత్తి నాగరాజు, కార్పొరేషన్ డైరెక్టర్లు బొక్కా అరుణ, పోతుమూడి రామచంద్రరావు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు, సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ఆనందరావు, దేవస్థానం చైర్మన్ గంట్రోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదించండి



పాలకొల్లు మెయిన్‌రోడ్డులో ఓటు అభ్యర్థిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



పాలకొల్లులో బంగారం షాపులో ఓటు అభ్యర్థిస్తున్న గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం జగన్‌ని ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) కోరారు. శనివారం పాలకొల్లు మెయిన్‌రోడ్డులో గుడాల గోపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గాంధీబొమ్మల సెంటర్ నుంచి ప్రచారం ప్రారంభించి చినగోపురం వరకు మెయిన్ రోడ్డుకి ఇరువైపులా ఉన్న వర్తకులను కలిసి ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని గుడాల గోపి కోరారు.

అభివృద్ధి మార్కు చూపిస్తా

ఈ సందర్భంగా గుడాల గోపి మాట్లాడుతూ పాలకొల్లులో అభివృద్ధి మార్కు చూపిస్తానన్నారు. 2024 ముందు పాలకొల్లు ఎలా ఉంది? తరువాత ఎలా ఉందనేది? స్పష్టంగా పాలకొల్లు నియోజకవర్గ ప్రజలందరికీ గుర్తుండిపోయేలా అభివృద్ధి చేస్తానన్నారు. విజన్‌తో పనిచేసి ముందుకు వెళతానన్నారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని వర్తకులను కోరారు. పాలకొల్లులో ఏ వర్తకుడికి అధికారుల నుంచి గానీ లేదా ఇతర ఏ వర్గం నుంచి ఇబ్బందులు లేకుండా పనిచేస్తానన్నారు. పాలకొల్లు చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అనుబంధంగా ఉన్న వర్తక సంఘాల్లోని సభ్యుల సూచనలు, సలహాలు పాటించి అభివృద్ధి చేస్తానన్నారు. ప్రచారంలో టీటీడీ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, నాయకులు చిట్టూరి ఏడుకొండలు, అడబాల వెంకటరమణ, చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, కర్రా జయసరిత, మద్దా చంద్రకళ, సాలా నరసయ్య, ఆర్యవైశ్య సంఘ నాయకులు మామిడి బాబు, జవ్వాది రాజా, నంబూరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూముల్లో సామగ్రి భద్రం



పాలకొల్లు సెంట్రల్: స్ట్రాంగ్ రూముల వద్ద పోలింగ్ సామగ్రి దిగుమతి చేస్తున్న సిబ్బంది

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సామగ్రి పట్టణానికి చేరుకుంది. శనివారం పట్టణంలోని అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములకు ఎన్నికల సామగ్రి చేరుకున్నాయి. ఎన్నికల రిటరింగ్ ఆఫీసర్ (ఆర్ఓ) బి.ఎస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 190 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. వీటి నిమిత్తం 228 బ్లాలెట్ యూనిట్లు, 228 కంట్రోల్ యూనిట్లు, 243 వీవీ ప్యాట్‌లు వచ్చాయన్నారు. పోలింగ్ స్టేషన్లకు సంబంధించి బీయూసీలు 20 శాతం, వీవీ ప్యాట్‌లు 30 శాతం అదనంగా వచ్చాయని తెలిపారు. తహసీల్దార్ మధుసూనదరావు, సీఐ కె.మంగాదేవి పాల్గొన్నారు.

ఆచంటలో..

పెనుగొండ: తొలి విడతలో రాండమైజేషన్ పూర్తయిన ఈవీఎంలను ఆచంటలోని ఎంవీఆర్ జూనియర్ కళాశాలలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచామని ఆచంట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, పర్యాటక శాఖ అధికారి రీజనల్ డైరెక్టర్ వి.స్వామి నాయుడు తెలిపారు. శనివారం ఆయన విలేకరుతో మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించి పార్లమెంటు, అసెంబ్లీ బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్ యూనిట్స్ వచ్చాయన్నారు. మే 1న రాజకీయ ప్రతినిధుల సమక్షంలో రెండో విడత రెండమైజేషన్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆచంట తహసీల్దారు ఐపీ శెట్టి, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దారు ఎం.రామప్రసాద్‌రాజు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని మరోసారి గెలిపించాలి



11వ వార్డులో ప్రచారంలో భాగంగా ఐరన్ చేస్తున్న ముదునూరి సతీమణి శారదావాణి

నరసాపురం: నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పెద్దఎత్తున కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజును గెలిపించాలని ముదునూరి సతీమణి శారదావాణి ప్రజలకు సూచించారు. భర్త గెలుపు కోరుతూ శారదావాణి శనివారం 11వవార్డులో జోరుగాప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరగి ఓట్లు అభ్యర్థించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, ద్వారా గంగాభవానీ, కాగిత సత్యవాణి, కావలి నాని తదితరులు ఉన్నారు.

సారవలో కృష్ణంరాజు ప్రచారం

నరసాపురం రూరల్: తన తండ్రి ముదునూరి ప్రసాదరాజుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మరోమారు గెలిపించాలని ఆయన తనయుడు ముదునూరి శ్రీకృష్ణంరాజు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. శనివారం సారవ గ్రామంలో పర్యటించి సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్ కైల లావణ్య, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, కడలి రాంబాబు, సతీష్, చినిమిల్లి చందు పాల్గొన్నారు.

వలంటీర్లపై చంద్రబాబుది కపట ప్రేమ



తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు సంఘీభావం తెలుపుతున్న సిద్ధాంతం వలంటీర్లు

పెనుగొండ: ప్రజలను మభ్యపెట్టడంలో నేర్పరైన చంద్రబాబు ప్రజలకు సేవ చేస్తున్న వలంటీర్లపై బురద జల్లి అక్కసు వెళ్లగక్కాన్నారని, ఇప్పుడు వారిపై కపట ప్రేమను చూపుతున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం సిద్ధాంతానికి చెందిన వలంటీర్లు తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును కలిసి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో నియోజకవర్గ వలంటీర్ కన్వీనరు కర్రి అనురాధా జోగిరెడ్డి, వైఎస్సార్ సీపీ సిద్ధాంతం అధ్యక్షుడు జుత్తిగ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

మదన గోపాలుడికి పూజలు

వల్లూరులోని రుక్మిణీసత్యభామ సమేత మదన గోపాలస్వామి ఆలయంలో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, మైలే ఏసురత్నం, సొసైటీ ఛైర్మన్ నార్ని వీర వెంకట సత్యనారాయణ, పెచ్చెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.